# సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | గురువారం 10 సెప్టెంబర్ 2026


## సత్యన్న దృష్టికి...
## బలిజల బాధలు..!!

అధికారికంగా కృష్ణ దేవరాయ జయంతిని నిర్వహించాలి.

స్థానిక ఎన్నికల్లో బలిజలకు ప్రాధాన్యత ఇవ్వాలి... కాపు భవన్ కు స్థలం కేటాయించాలి.

....మంత్రి సత్యకుమార్ యాదవ్ కి.....కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ వినతి





ధర్మవరం సెప్టెంబర్ 9 సీమ వార్త.

బలిజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ని కలిసి బలిజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రధానంగా కింది అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు: - మిగతా3లో




## నిజం గెలిచింది...
### 11 సీట్లకు పడిపోయింది.!!

....ఆ చీకటి రోజును తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు

....అందుకే జగన్ రెడ్డిని 11కి పరిమితం చేశారు

....నిజం గెలిచింది కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

....చంద్రబాబు అరెస్టుకు 3ఏళ్లయిన సందర్భంగా దీపాలు వెలిగించిన సునీత

....ఆ రోజు పోరాటాల్ని మరోసారి గుర్తు చేసిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం సెప్టెంబర్ 9 సీమ వార్త.

2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు - మిగతా3లో






## పంకా " పగబట్టి...
## నిజాయితీకి సంకెళ్ళేసి మూడేళ్లు..!!

....నిజాయితీకి నిలువటద్దం సీఎం చంద్రబాబు.. ......రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పుట్టపర్తి డెస్క్ (అమరావతి) సెప్టెంబర్ 9 సీమ వార్త.

మూడేళ్ల కిందట ఇదే రోజు నీతి, నిజాయితీకి నిలువుటద్దమైన సీఎం చంద్రబాబునాయుడును ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో నిర్బంధించిందని, కోర్టులు, ప్రజలే కాకుండా మొత్తం ప్రపంచమే ఆయనకు అండగా నిలిచిందని, చివరికి కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుంచి బయటపడ్డారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తన రాజకీయ జీవితంలో సీఎం చంద్రబాబునాయుడు ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. అటువంటి నేతపై కక్షసాధింపులకు పాల్పడిన వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. 2023 ఇదే రోజున సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత నేతృత్వంలో కూటమి నాయకులు, మహిళలు కొవ్వొత్తులు బుధవారం రాత్రి వెలిగించారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, నిజమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంతా మంత్రి సవిత మాట్లాడుతూ, తన అసమర్థ పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతతో పాటు సీఎం చంద్రబాబుకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజామద్దతను చూసి జగన్ ఓర్వలేకపోయారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏనాడూ అవినీతి, అక్రమాలను పాల్పడని సీఎం చంద్రబాబుపై ఆనాడు తప్పుడు కేసులు పెట్టి జైల్లో 53 రోజులను బంధించారన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఆనాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఏక కంఠంతో ఖండించారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ధర్నాలు, రాస్తారోకోలతో నిరసన తెలియజేశారన్నారు. చివరికి - మిగతా3లో




## వైద్యుడే భగవంతుడు...
## డాక్టర్ సిరి రూపంలో ప్రత్యక్షం.



......మంచానపడ్డ అబాక్యురాలిని అక్కున చేర్చుకున్న డాక్టర్.

.... నేత కార్మికురాలికి.... జీవితాంతం వైద్యం తో పాటు కుటుంబ జీవనానికి అండ.

..... రెండు నెలల నిత్యావసరం సరుకులతో పాటు మందులు అందజేసిన వైద్యురాలు సిరి.

.... గోరంట్ల రేవతి కుటుంబాన్ని దత్తత తరహా అక్కున చేర్చుకున్న... కదిరి వైద్యురాలు సిరి.

.... డాక్టర్ వెంట... మాతృశ్రీ అనాధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి.

## 150 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

చేసిన ఏకైక జెడ్పీటిసి ఉమేష్



**మడకశిర సెప్టెంబర్ 9 సీమ వార్త** నియోజకవర్గం ఆగళి మండలం లో ఈరోజు ఒక గొప్ప చరిత్రాత్మక కార్యక్రమాన్నిమన ఆగళి మండలం తెలుగుదేశం పార్టీ,రాయలసీమ ఏకైక జడ్పీటీసీ ఉమేష్ మండలంలోని దాదాపు 150 ఉపాద్యాయులకు ఘనంగా విందు భోజనం ఏర్పాటు చేసి నంతరం శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు .అనంతరం ఉపాధ్యాయులు సమాజానికి మొట్టమొదటి మెట్టు,వారు లేకపోతే మనకు మంచి చెడులు నేర్పే వారు ఉండరని వారి గురించి గొప్పగా కొనియాడారు. ఈ సందర్భంగా కన్వీనర్ తిప్పే స్వామి, మాజీ సర్పంచ్ రవికుమార్, టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఖ

## వినాయక చవితి ఉత్సవం పై సమావేశం నిర్వహించిన సీఐ శ్రీనివాసులు



**యాడికి సెప్టెంబర్ 09 ( సీమ వార్త )** సెప్టెంబర్ 14వ తేదీన వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని వినాయక విగ్రహాల ఏర్పాటుపై సమావేశమును వినాయక మండపాలు ఏర్పాటు చేస్తున్న కమిటీ సభ్యులను పిలిచి సమావేశంను సీఐ శ్రీనివాసులు ఎస్ఐ గోపాల్ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారిరువురు పలు సూచనలు అందజేశారు 14వ తారీఖున వినాయక విగ్రహమును పూజ చేసి కూర్చోబెట్టి 16వ తారీఖున నిమజ్జనం చేసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగినది అలాగే వినాయక మండపాల ఏర్పాటు గురించి శ్రద్ధ వహించాల్సిందిగా కమిటీ వారికి సూచించడం జరిగింది ఎటువంటి షార్ట్ సర్క్యూట్ వంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండపాలను దగ్గర ఉండి మంచిగా నిర్మించుకోవాలని సౌండ్ సిస్టమును మంచిగా ఏర్పాటు చేసుకోవాలని భక్తిశ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవాలని సంప్రదాయమైన విధానాలను పాటించాలని ఆయన పలు సూచనలు ఇవ్వడం జరిగింది నిమజ్జనం జరిపే స్థలం గురించి తదుపరి చర్చించి సమయం, స్థలమును మరల ప్రకటిస్తామని అందరూ కలిసికట్టుగా సోదరభావంతో వినాయక చవితి పండుగ ను నిర్వహించుకోవాల్సిందిగా సీఐ శ్రీనివాసులు ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు యాడికి మండలంలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిజం గెలిచింది కార్యక్రమం

53 కొవ్వొత్తులను వెలిగించిన మండల అధ్యక్షులు



**టి సుండుపల్లి సెప్టెంబర్ 9సీమ వార్త** అర్ధరాత్రి సమయంలో చంద్రబాబు నాయుడు ని అరెస్ట్ చేసి, రోడ్డు మార్గంలో కోర్టుగా తరలించడం అనంతరం 53 రోజులు పాటు జైలు లో నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలను కలిచివేసిన ఘటననుకు మూడు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా సుండుపల్లి పల్లి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో 53 కొవ్వొత్తులను వెలిగించి నిరసన తెలిపారు అనంతరం చంద్రబాబు నాయుడు జిందాబాద్ తెలుగుదేశం పార్టీ జిందాబాద్ నారా లోకేష్ బాబు జిందాబాద్ అంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు నినాదాలు చేశారు. అనంతరం మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం టిడిపి ఎప్పటికీ పోరాడుతుందని, చంద్రబాబు నాయుడు పై జరిగిన ఘటనను ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ శ్రేణులు ఐక్యంగా నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధితోయువత అభివృద్ధి

శ్రీ రాఘవేంద్ర బట్టల షాపు ప్రారంభం



**టి సుండుపల్లి సెప్టెంబర్ 9సీమ వార్త** యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు అన్నారు. సుండుపల్లి మండల కేంద్రంలోని రాయచోటి రోడ్డు మార్గంలో రాయవరం గ్రామపంచాయతీకి చెందిన మైలమూరి పెంచలయ్య కుమారులు నరసింహులు, శివ ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర కలెక్షన్స్ బట్టల షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసశీ ఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. యువత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, అర్హులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుమ్మల రవిశంకర్, కల్లూరి నాగరాజా, గువ్వల కిషోర్ కుమార్, కల్లూరి పవన్ కుమార్, సుంకర నరేష్, గుబల నరేంద్ర, నాగేష్, ఫాజిల్, తబరేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిని అభినందించిన అసిస్టెంట్ డైరెక్టర్

రికార్డులు, విద్యార్థుల క్రమశిక్షణ, పాఠశాల సౌకర్యాలను పరిశీలించి ప్రశంసలు

విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి నాణ్యతను పరిశీలించిన ఏడీ, హెచ్ఎం






**రొద్దం, సెప్టెంబర్ 09 (సీమవార్త):** మండలంలోని పెద్దమంతూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను శ్రీ సత్యసాయి జిల్లా డీఈఓ కార్యాలయం నుండి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ లాజర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల రికార్డులు, అటెండెన్స్ రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించి నిర్వహణ బాగుందని ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అనంతరం తరగతి గదులను తనిఖీ చేసి లైటింగ్, ఫ్యాన్లు, డెస్కులను పరిశీలించారు. విద్యార్థులు స్టడీ చైర్లపై కూర్చొని చదువుకోవడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జిల్లాలోనే తమ పాఠశాలను టాప్‌లో నిలపాలని సూచించారు. డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి ఓపెన్ టెన్త్ ద్వారా పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు."మీ హెచ్ఎం పిల్లల భవిష్యత్తు కోసం, స్కూల్ అభివృద్ధి కోసం ఎంత తపన పడుతున్నారో నా దృష్టికి వచ్చింది. ఆయనకు మీరందరూ సపోర్టుగా నిలిచి కష్టపడితే ఫలితాలు మరింత పెరుగుతాయి" అని ఏడీ లాజర్ అన్నారు.అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో ఏడీ లాజర్, హెచ్ఎం ముజఫర్ హుస్సేన్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజనం రుచిగా, నాణ్యతగా ఉందని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కాశీ విశ్వేశ్వర శివలింగం ప్రతిష్ట వేడుకలు,



**తాడిమర్రి సెప్టెంబర్ 9 (సీమ వార్త)** మండల కేంద్రంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో బుధవారం శివ భక్తురాలు దేవర రేణుక సొంత నిధులతో కాశీ విశ్వేశ్వర క్షేత్రం నుండి తీసుకువచ్చిన విశ్వేశ్వర శివలింగం, మరియు నంది విగ్రహప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు,హోమాలు, అభిషేకాలు,అర్చనలు నిర్వహించిదేవదేవుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు, విగ్రహ ప్రతిష్ట వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కోలాటం, మరియు పౌరాణిక నాటకం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి, శివలింగం ప్రతిష్ట వేడుకలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు సోమ కోటి ఆదినారాయణ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రాయలసీమ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్సీపీ నాయకులు



**మడకశిర సెప్టెంబర్ 9 సీమ వార్త** రాయలసీమ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని బాగేపల్లి టోల్‌గేట్ వద్ద రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై.సి.గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ హలుకూరు కాంతరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో పాటు రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి , రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్, మండల అధ్యక్షులు కల్లుమరి శ్రీరాములు, పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు జి.ఎస్. నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వశీంబేగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, పట్టణ పబ్లిసిటీ అధ్యక్షులు రఘునందన్, మండల కార్యదర్శి నరేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, ??పుష్పగుచ్ఛం అందజేసి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రికి వినతి పత్రం అందజేత.

బలిజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్



**ధర్మవరం సెప్టెంబర్ 9 సీమ వార్త :** బలిజ సామాజికం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, గత ప్రభుత్వ హయాంలో పోతుకుంట రోడ్డులో కాపు భవన్ కోసం ప్రభుత్వం కేటాయించిన 69 సెంట్ల స్థలంలో కొంత భాగం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని పరిరక్షించి కాపు భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, బలిజల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలని, ప్రతి జిల్లాలో కాపు భవన్ ఏర్పాటుకు 2 ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు ?2 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, బలిజలు ప్రస్తావించిన సమస్యల్లో న్యాయమైన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. బలిజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే సంఘం నాయకులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్లి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కాపునాడు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు బలిజ సంఘం నాయకులు శ్రీరాములు, గందోడి రాజా, ఎర్రగుడి కొండమీద రాయుడు, అచ్యుత లక్ష్మయ్య, చింతల భాస్కర్, తోట కొండమీద రాయుడు, పసుపులేటి వెంకటేష్, గుండ్లపల్లి ధనుంజయ, పాలగిరి గోపి, పాలగిరి వరలక్ష్మి, సుబ్రహ్మణ్యం, పద్మరాజ, శేషయ్య, చిన్నరాయుడు, ఇంద్రా రాయల్, పద్మా మణికంఠ, లోని కోట మల్లికార్జున, పాలగిరి దేవి ప్రియ, గొట్లూరు వెంకటాచలం, శ్రీరాములు,ముక్తం ఈశ్వరయ్య ,ముక్తం మణి తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం,

సమగ్ర సమాచారం, పారదర్శకతతో పట్టాదారు పాసుపుస్తకాలు ముద్రణ, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెడ్డి,



**తాడిమర్రి సెప్టెంబర్ 9 (సీమ వార్త)** రైతులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు వారికి అనేక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సచివాలయం (1)లోరీ సర్వే పూర్తి అయిన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇప్పటికే అనేక గ్రామాలకు సంబంధించిన రైతులకు సమగ్ర సమాచారం తోపాటు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రైతులకు సంబంధించిన భూముల వివరాలను మరింత భద్రంగా ఉంచడంతోపాటు భూమికి సంబంధించిన లావాదేవీలు మరియు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అనుగుణంగా పట్టాదారు పాసు పుస్తకాలను ముద్రించడం జరిగిందని తెలిపారు. భూ రికార్డులకు సంబంధించి ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. రీ సర్వే ద్వారా భూములు వివరాలు క్రమబద్ధీకరించడంతో భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తే అవకాశం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు ఎస్పీ పోతలయ్య, బాబు, రవీంద్రారెడ్డి,తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

## నిజం గెలిచింది -- 53 దీపాలతో టీడీపీ సంఘీభావం.



**పెనుకొండ సెప్టెంబర్ 9 సీమవార్త.** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా, ఆయన జైలులో గడిపిన 53 రోజులు అక్రమ అరెస్టు కి వ్యతిరేకంగా బుధవారం సంఘిభావ ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, గౌరవ మంత్రి సవితమ్మ సూచనల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ఓల్డ్ అన్నా క్యాంటీన్ ఆఫీస్) వద్ద 53 దీపాలు వెలిగించి "నిజం గెలిచింది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు 53 దీపాలు వెలిగించి చంద్రబాబు నాయుడు గారికి సంఘీభావం తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి "నిజం గెలిచింది", "చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, కన్వీనర్లు శ్రీరాములు యాదవ్, ఈశ్వర ప్రసాద్,ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరాముడు, దాదు, త్రివేంద్ర, రామలింగ, కన్నా, సోముశేఖర్,హనుమంతు తదితర టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఐటిఐ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన తులసి రెడ్డి.



**వేంపల్లె, సెప్టెంబర్ 09, సీమవార్త :** బుధవారం వేంపల్లి లో స్వర్గీయ కందుల ఓబుల్ రెడ్డి ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రావు అధ్యక్షతన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కడప కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ విశ్వప్రసాద్, వేంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఐటిఐ కోర్సు సామాన్య,మధ్యతరగతి కుటుంబాల వారికి ఒక వరం లాంటిది అన్నారు. ఐటిఐ కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక. పారిశ్రామిక రంగం అభివృద్ధికి నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరం ఉన్న దూరదృష్టి తో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 1950లో ఐటిఐ లను ఏర్పాటు చేశారు.ప్రస్తుతం దేశంలో అటు ప్రభుత్వ ఇటు ప్రైవేట్ రంగంలో 14700 ఐటీలు ఉన్నాయని తులసి రెడ్డి అన్నారు.ఐటిఐ చదివిన విద్యార్థులకు రైల్వే శాఖ,బీహెచ్ఈఎల్, ఎన్టిపిసి, ఓఎన్జిసి,డిఆర్డిఓ లాంటి ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.టాటా మోటార్స్,మారుతి సుజుకి, ఎల్ అండ్ టి లాంటి ప్రైవేట్ సంస్థల్లో కూడా అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. అంతే కాకుండా ఎలక్ట్రిషన్ గా, ప్లంబర్గా,ఏసీ మెకానిక్ గా స్వయం ఉపాధి సంస్థలు పెట్టుకోవచ్చు అన్నారు. పాలిటెక్నిక్ విద్యలో రెండవ సంవత్సరంలో ఐటీ పాస్ అయిన విద్యార్థులు చేరవచ్చుఅన్నారు.ఈ విధంగా ఐటిఐ కోర్స్ ద్వారా బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని,ఇటువంటి విద్యాసంస్థను కందుల కుటుంబీకులు అందరికీ అందుబాటులో ఉండే విధంగా వేంపల్లిలో నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి కళాశాల సిబ్బంది, విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోషణ్ మాహ్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**సోమందేపల్లి సెప్టెంబర్ 9 సీమ వార్త** మండల కేంద్రం ప్రాజెక్ట్ పరిధిలోని సెక్టార్ లో ఉర్దూ పాఠశాలలో ఆదేశాల మేరకు డాక్టర్ శాంత లక్ష్మి సూచనల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి ఆధ్వర్యంలో 9వ రాష్ట్ర పోషన్ మహా 2026 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం సిడిపిఓ ఆధ్వర్యంలో లైవ్ వెబ్ కాస్ట్ నిర్వహించారు. వారణాసి లోని రుద్రాక్ష్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన పోషణ్ మహ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అంగనవాడి కార్యకర్తలు లైవ్ లో వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కౌమార దశలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై అంగనవాడి టీచర్లకు అవగాహన కల్పించారు. విద్యార్థులు శారీరకంగా మానసింగా వేగంగా ఎదుగుదల జరుగుతుందని అందువల్ల ప్రోటీన్లు ఐరన్ కాల్షియం విటమిన్లు ఖనిజలవణాలు వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఆకుకూరలో పప్పులు, శనగలు పెసలు చిరుధాన్యాలు గుడ్డు లేదా అందుబాటులో ఉన్న ప్రోటీన్ ఆహారాలు తాజా పండ్లు మరియు కూరగాయలు తీసుకోవాలి అల్పాహారం తప్పకుండా తీసుకోవాలన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ లో చైతన్య విద్యార్థిని ప్రతిభ

**వేంపల్లె, సెప్టెంబర్ 09, సీమవార్త :**రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్లలో స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థిని తలారి తనుశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్లో ప్రతిభ చూపిన విద్యార్థిని తలారి తనుశ్రీ ని బుధవారం పాఠశాల ఆవరణంలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 3న రాజమండ్రిలో జరిగిన అండర్--16 విభాగంలో 3వ ర్యాంక్ సాధించగా సెప్టెంబర్ 6న రాష్ట్ర స్థాయిలో తిరుపతిలో జరిగిన 5 వ చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్లో 1వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. చిన్న వయస్సులోనే చెస్పై ఆసక్తి పెంచుకొని, నిరంతర సాధనతో తలారి తనుశ్రీ ఈ విజయాలను సాధించడం అభినందనీయమని తెలిపారు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ వరుసగా ర్యాంకులు సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. రాబోయే ర్యాంకింగ్ టోర్నమెంట్లలో కూడా ఇదే పట్టుదలతో మరింత మెరుగైన ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి కోరారు. చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే విద్యార్థిని విజయానికి నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న ఆమె తల్లిదండ్రులను, శిక్షణ అందించిన చెస్ కోచ్లను, పాఠశాల ఉపాధ్యాయులను కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలోనూ రాణించేలా పాఠశాల తరఫున అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లో ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని చెప్పారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన వేదికను కల్పించడం పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.



# నిజాయితీకి నిలువటద్దం ముఖ్యమంత్రి చంద్రబాబు నీరుగంటి చంద్రశేఖర్




**సోమందేపల్లి సెప్టెంబర్ 9 సీమ వార్త** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బుధవారం సాయంకాలం నిజం గెలిచిందని కొవ్వొత్తులు వెలిగించారు.గత మూడేళ్ల కిందట ఇదే రోజు నీతి, నిజాయితీకి నిలువుటద్దమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో నిర్బంధించి కోర్టులు ప్రజలే కాకుండా మొత్తం ప్రపంచమే ఆయనకు అండగా నిలిచిందని చివరికి కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుంచి బయటపడ్డారని హిందూపురం పార్లమెంటు కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ తెలిపారు. తన రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని అటువంటి నేతపై కక్షసాధింపులకు పాల్పడిన వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. 2023 ఇదే రోజున ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ సోమందేపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నీరుగంటి చంద్రశేఖర్ నేతృత్వంలో కూటమి నాయకులు, మహిళలు పాల్గొని సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నిజమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ తన అసమర్థ పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతతో పాటు సీఎం చంద్రబాబుకు రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజామద్దతను చూసి జగన్ ఓర్వలేక పోతురన్నారని తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏనాడూ అవినీతి, అక్రమాలను పాల్పడని సీఎం చంద్రబాబుపై ఆనాడు తప్పుడు కేసులు పెట్టి జైల్లో 53 రోజులను బంధించారని చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఆనాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఏక కంఠంతో ఖండించారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ధర్నాలు, రాస్తా రోకోలతో నిరసన తెలియ జేశారన్నారు. చివరికి కోర్టులు సైతం సీఎం చంద్రబాబు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని తీర్పునివ్వడంతో జగన్ పెట్టిన తప్పుడు కేసుల నుంచి సీఎం చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకొచ్చారన్నారు. ఎప్పటికైనా నిజం, ధర్మమే గెలుస్తుందని సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టు రుజువు చేసిందన్నారు. జగన్ ఎన్ని రాజకీయ కుట్రలు చేసినా, అక్రమంగా జైల్లో నిర్బంధించినా వెనుకంజ వేయలేదని, ప్రజల పక్షానే సీఎం చంద్రబాబు నిలిచారని అన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబు విడుదల కోసం పరితపించిన రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు, విదేశాలకు చెందని ఎన్ఆర్ఐలకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు తావేలేదన్నారు. చింత చచ్చినా పులుపు చావనట్లు ప్రజలు గుణపాఠం చెప్పినా, జగన్ బుద్ధి మారడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న జగన్ తన నీలి మీడియాలో తప్పుడు వార్తలు ప్రచురిస్తూ విషం కక్కుతున్నారన్నారని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడును కూటమి ప్రభుత్వాన్ని అబాసుపాల్జేసేలా కుట్ర పన్నుతున్న గొడ్డలి పార్టీకి, జగన్ కు స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఖ

# ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకం





-మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం

**వేంపల్లె, సెప్టెంబర్ 09, సీమవార్త :** ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకమని మత గురువు కరీముల్లా పేర్కొన్నారు. స్థానిక పులివెందుల రోడ్డులోని ఫైర్ స్టేషన్ సమీపంలోని వేబ్రిడ్జి వెనుక నూతనంగా టిడిపి నేత పీరా సాహెబ్ ఏర్పాటు చేసిన పెనుకొండ బాబా స్వామి ధ్యాన మందిరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ బాబా స్వామి ధ్యాన మందిరంలో వేప మొక్కను టిడిపి మండల ఇన్ చార్జ్ రఘునాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు నాటి నీరు పోశారు. అలాగే ధ్యాన మందిరంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి టిడిపి మండల ఇన్ చార్జ్ రఘునాథ్ రెడ్డి ప్రారభించి పలువురికి అన్నం వడ్డించారు. అలాగే వర్షం కోసం కూడ ప్రత్యేక ప్రార్థనలను చేపట్టారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ మత సామరస్యం, సోదరభావం, పేదలకు అండగా నిలవడం వంటి మంచి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెనుకొండ బాబా స్వామి ధ్యాన మందిరం నిర్వాహకుడు పీరా సాహెబ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మానవాళికి శాంతి, ప్రేమ, కరుణ, సోదరభావం, దానధర్మాల ప్రాధాన్యతను బోధించారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలోని పేదలు, నిరుపేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు. పెనుకొండ బాబా స్వామి పేరుతో ధ్యాన మందిరాన్ని నూతనంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవిస్తూ సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించుకోవాలని పలువురు కోరారు.

## మిథున్ రెడ్డితో అమరాపురం వైకాపా సీనియర్ నాయకులు



**అమరాపురం సెప్టెంబర్ 9సీమవార్త** సత్యసాయి జిల్లా పెనుకొండలోని ఎన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి విచ్చేయడంతో మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప సీనియర్ వైకాపా నాయకులు అమరాపురం మండలానికి చెందిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేష న్ కోఆర్డినేటర్ మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు,సి ఈ సి మెంబర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్, వైకాపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రొళ్ళ జెడ్పిటిసి అనంతరాజు, వజ్ర భాస్కర్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మరియు నియోజకవర్గాల సమన్వయకర్తల సమక్షంలో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, సత్యసాయి జిల్లాలో పార్టీ సత్తా చాటాలని, ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో పార్టీ జెండా రెపరెపలాడేలా కృషి చేయాలని సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి నియోజకవర్గంలోని అత్యధిక శాతం వైకాపా అభ్యర్థులే విజయం సాధించే విధంగా కృషి చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైకాపా విజయానికి కృషి చేయాలని ఆయన తెలియజేసినట్లు నాయకులు తెలిపారు

## నిత్యవసర సరుకులు ధరలు తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం సిపిఐ




**గుంతకల్ సెప్టెంబర్ 09సీమా వార్త** గుంతకల్ సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్ ఆర్డీవో కార్యాలయం ముందు నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి జిల్లా అధ్యక్షుడు మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ,2014 నుండి 2026 వరకు నిత్యవసర సరుకులు లా ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేవలం దళారులు, నిలువ దారులు, కార్పొరేట్లు బ్లాక్ మార్కెటింగ్ లో నిలువలను స్టాకు పెట్టి కోట్లాది రూపాయలను అక్రమ మాఫియా కి పాల్పడుతున్నారు.దీని ద్వారా ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు పెరగడం తద్వారా నిత్యవసర సరుకులు పెరగడం పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారు.వెంటనే అధిక ధరలు నియంత్రించాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నది ప్రజలు ధరలు నియంత్రణ విషయంలో సీపీఐ పార్టీగా మూడు డిమాండ్లు చేస్తున్నాము స్టోర్ నందు 14 రకాల నిత్యవసర సరుకులు సబ్సిడీ ధరలకు ఇవ్వాలి.ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.లేని పక్షాన భవిష్యత్తులో సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ఏ ఐ టి యు సి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీనివాసులు ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య ప్రసాద్, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య ఏఐవైఎఫ్ నాయకులు నందు బబ్బి సాయి ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి షాహిద్, అధ్యక్షులు సెంటన్ ఆటో యూనియన్ నాయకులు అంజి సిపిఐ నాయకులు ఉమర్ భాష గురుస్వామి రామాంజి నారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే అంతా తప్పుల తడక...

గత ప్రభుత్వంలో దొర్లిన తప్పులను సరిదిద్దాం

విలేకరుల సమావేశంలో నాయకులు



**గాండ్లపెంట, సెప్టెంబర్ 9 సీమవార్త....** గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వేలో దొర్లిన తప్పులను తమ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని సరిదిద్దారని ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డ్రోన్ సహాయంతో భూ సర్వే జరిపించడం జరిగిందన్నారు. ఈ భూ సర్వేలో అంతా తప్పులు తడకగా మారిందన్నారు. దీంతో రైతులకు జరిగిన అన్యాయం గురించి తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. రైతులకు సంబంధించిన ఒకరి ఫోటో ఒకరికి మ్యాపింగ్ కావడమే కాకుండా, పట్టాదారు పాసుబుక్కుల్లో అనేక తప్పులు దొర్లాయని తెలిపారు. వీటన్నింటినీ సరిదిద్దాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అనంతరం ఎలాంటి తప్పులు లేని, ఆధునిక సాంకేతికతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను తమ ప్రభుత్వం రైతులకు అందించి రైతులకు తగిన న్యాయం చేయడం జరిగిందన్నారు. మండలంలోని తుమ్మలబైలు, కురుమామిడి గ్రామాల్లో జరిగిన అప్పులను నేడు సరిదిద్ది రైతులకు తప్పులు లేని క్యూఆర్ కోడ్ పాసుబు క్కులను అందించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు గోపాల్ నాయక్, శీనా నాయక్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయాలి....

సమావేశంలో తీర్మానం



**గాండ్లపెంట, సెప్టెంబర్ 9 సీమ వార్త....**తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలో పశువులకు గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు తెదేపా కార్యకర్తలు విన్నవించారు. మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం బుధవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని 14 గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యల గురించి ప్రస్తావించారు. ముఖ్యంగా పశుగ్రాసం కొరత ఏర్పడిన నేపథ్యంలో పశుగ్రాసం కేంద్రాలు ఏర్పాటు చేయాలని కార్యకర్తలు సూచించారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసి నియోజకవర్గ శాసనసభ్యుడు కంది కుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బోరు బావుల్లో అదనపు పైపులు ఏర్పాటు, కొత్త బోర్లు తవ్వకం తదితర విషయాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్,పలు గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధరల పెరుగుదలపై సీపీఐ పోరుబాట

దళారీ దోపిడీకి చెక్ పెట్టి, ఇంధనంపై వ్యాట్ తగ్గించాలని తహసీల్దార్ కు వినతి



**తాడిపత్రి, సెప్టెంబర్ 09 సీమ వార్త :** నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్, దళారీ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పోరుబాట చేపట్టారు. తాడిపత్రి నియోజకవర్గ తాసిల్దార్ కార్యాలయం వద్ద బ్లాక్ మార్కెట్ నిల్వలు, దళారీ దోపిడీని అరికట్టి ప్రజలపై భారాన్ని తగ్గించాలని కోరుతూ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి. రంగయ్య మాట్లాడుతూ.. చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలపై ధరల భారం రోజురోజుకూ పెరిగిపోతోందని, ప్రజల వంటింటిని మండిస్తున్న ధరల పెరుగుదలను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ పై పన్నుల భారాన్ని తగ్గించి రవాణా ఖర్చులను తగ్గించాలని అన్నారు. ఇంధన ధరలు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలపై అదనపు భారం పడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ పై 31 శాతం వ్యాట్ తో పాటు ఇతర సెస్సులు, డీజిల్ పై 22.25 శాతం వ్యాట్ తో పాటు ఇతర సెస్సులు వసూలు చేస్తున్నారని, ఇంధనంపై పన్నుల భారాన్ని తగ్గించడం ద్వారా రవాణా ఖర్చులను, తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు.లను చూస్తూ భోజనం చేసే వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, తాడిపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య, సాలివేముల సూరి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే. భూతన్న కు ఘన సన్మానం



**మడకశిర సెప్టెంబర్ 9 సీమ వార్త** పట్టణంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల నాలుగో వార్డ్ నందు మడకశిర తాలూకా ఉద్యోగులు జిల్లా మాజీ కార్యదర్శి వి.ఎన్. మాలింగప్ప ఆధ్వర్యంలో ఇటీవల మాదిగ జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మడకశిర తాలూకా నుంచి ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించిన కే. భూతన్న ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, జిల్లా తాలూకా వాల్మీకి సంఘ నాయకులు, పంచాయతీరాజ్, రెవెన్యూ,కాంట్రాక్ట్ లెక్చరర్స్ సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన కే. భూతన్న మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ యొక్క ఎమ్మార్పీఎస్ ఉద్యమం యొక్క ప్రారంభ సంఘటనలు, అనుభవాలను, వారి యొక్క పోరాట త్యాగాలను వివరించారు. పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారు ఏ ఆశయం కోసమైతే నన్ను నియమించారో దాని కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బీఎస్పీలో చేరిన మాల్యావంతం రాంప్రసాద్

బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేస్తా: రాంప్రసాద్



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 09 సీమవార్త :** ధర్మవరం నియోజకవర్గము బత్తలపల్లి మండలం కి చెందిన మాల్యావంతం రాంప్రసాద్ విజయవాడలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్‌కు బీఎస్పీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ, గత 10 ఏళ్లుగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాల్లో భాగస్వామిగా పనిచేస్తున్నానని తెలిపారు. బహుజన సమాజానికి రాజ్యాధికారం, సామాజిక న్యాయం, సమానత్వం సాధించాలనే లక్ష్యంతో బీఎస్పీలో చేరినట్లు చెప్పారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సాహూ మహారాజ్, బహెన్జి మాయావతి, మాన్యవర్ కాన్షిరాం ఆశయాలు, బహుజన స్ఫూర్తితో ముందుకు సాగుతానని అన్నారు. గ్రామస్థాయి నుంచి బీఎస్పీని బలోపేతం చేయడానికి, బహుజన వర్గాల సమస్యలను ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్ కుమార్, పార్టీ రాష్ట్ర నాయకులు మరియు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్కు రాంప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బీఎస్పీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజయం

-- ప్రజాస్వామ్యానికి దక్కినగౌరవం

జిల్లా దిశా కమిటీ సభ్యురాలు మీనాక్షి రామిరెడ్డి



**అమరాపురం సెప్టెంబర్ 9 సీమవార్త** గత వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల విషయంలో అక్రమమని తేలడంతో ఇది గొప్ప విజయమని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సభ్యురాలు అమరాపురం మండల మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ద్వారా మరోసారి రుజువైందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు బనాయించి, రాజకీయంగా అనేక ఇబ్బందులకు గురిచేసి వేధించినప్పటికీ, ఆయన ధైర్యంతో, చట్టంపై నమ్మకంతో పోరాడి విజయం సాధించారని కొనియాడారు. ఎంతటి కష్టాలు ఎదురైనా ప్రజల తరఫున నిలబడిన ప్రజా నాయకుడికి ప్రజలే బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు.ఈ విజయం కేవలం ఒక వ్యక్తిది కాదని, ఏపీ ప్రజల నమ్మకానికి, ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని అన్నారు. వైసిపి బనాయించిన అబద్ధాల పునాదులు కూలిపోయి, చివరికి నిజమే గెలిచిందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## క్రీడాపోటీలు: తాలూకా స్థాయికి ఎంపిక.



**పావగడ : సెప్టెంబర్ 9 సీమ వార్త** పావగడ : పట్టణంలోని తాలూకా క్రీడా మైదానంలో బుధవారం జరిగిన కసబా హోబళి స్థాయి క్రీడా పోటీల్లో పట్టణంలోని వి.ఎస్. కన్నడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వి.ఎస్. కన్నడ ఉన్నత పాఠశాల విద్యార్థులైన అశోక్, యశ్వంత్, రంజిత్, రవీంద్ర, యశ్వంత్, అభి, భార్గవ్, ప్రజ్వల్, నిఖిల్ అనే విద్యార్థులు హోబళి స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని త్రో బాల్ పోటీలో ప్రథమ స్థానం సాధించి తాలూకా స్థాయికి ఎంపికయ్యారు. ఘనత సాధించిన విద్యార్థులను మరియు ప్రోత్సాహం అందించిన శారీరక విద్య ఉపాధ్యాయుడు పరంధామ రెడ్డిని పాఠశాల కార్యదర్శి అశ్వత్థ నారాయణ్, ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కిరణ్ కుమార్ ఎం., శారీరక విద్య ఉపాధ్యాయురాలు జయమ్మ, టిపిఇఒ బసవరాజ్ తదితరులు హాజరయ్యారు

## 50% సబ్సిడీతో రైతులకు దానా పంపిణీ



**మడకశిర సెప్టెంబర్ 9 సీమ వార్త** శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంఎస్ రాజు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు వెటర్నరీ ఆఫీస్ నందు పాడీ రైతులకు కూటమి ప్రభుత్వం 50% సబ్సిడీతో పశువులకు దాణ పంపిణీ చేయడం జరిగింది. అలాగే రైతులకు 75% జొన్నలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు , టౌన్ అధ్యక్షులు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా , క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్ వెటర్నరీ ఎడి అమర్ రెడ్డి, కల్లుమర్రి డీలర్లు మధుసూదన్, నాగభూషణం ,ఫీల్డ్ అసిస్టెంట్ సిద్దరాజు, రాజగోపాల్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు,

వాడ వాడల నిజం గెలిచింది,

లికొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు,



**తాడిమర్రి సెప్టెంబర్ 9 (సీమ వార్త)** గత వైసిపి పాలనలో ప్రస్తుతముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసి 53 రోజులు నిర్బంధించి నేటికీ మూడేళ్లు పూర్తయిన సందర్భంగా మండల వ్యాప్తంగాటిడిపి నాయకులు కార్యకర్తలు 53 దీపాలు వెలిగించి చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి ముసుగు శ్రీనివాసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి గత వైసిపి పాలనలో చేసిన అక్రమాలు దౌర్జన్యాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ నేరం చేయని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి53 రోజులు జైలులో పెట్టడం దుర్మార్గమని అన్నారు. ఎట్టకేలకు నిజం గెలిచి చంద్రబాబు నాయుడును ప్రజలు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు సీతారామలక్ష్మి, యువ నాయకులు ఈశ్వర్ తేజ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడికి నందిపల్లెకు చెందిన తేదేపా నాయకులు కొవ్వొత్తులతో నిరసన

- తేదేపా జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి



**వేంపల్లె, సెప్టెంబర్ 09, సీమవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపిన సందర్భంగా నందిపల్లెకు చెందిన జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, తేదేపా నాయకులు కొవ్వొత్తులతో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చంద్రబాబు నాయుడికి సంఘీభావం తెలిపారు. వైకాపా నాయకులు, అప్పటి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రబాబు నాయుడికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంగిరెడ్డి, శ్రీను, సుబ్బారెడ్డి, భాషా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ కొవ్వొత్తుల ర్యాలీ



**గాండ్లపెంట సెప్టెంబర్ 9 సీమ వార్త....** మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో టీడీపీ మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు 'నిజం గెలిచింది' అనే నినాదంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని గతంలో అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు జైలులో ఉంచినా ధైర్యంగా ఎదుర్కొని బయటకు వచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సికిందర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దొనకొండ ఆనంద్, అక్రమ్, జనరల్ సెక్రెటరీ ఆసిఫ్, యూనిస్, శీనా నాయక్, మౌలా, ఫీల్డ్ అసిస్టెంట్ బాబు దిన్, ఆంజనేయులు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్‌లో సత్యసాయి జిల్లా క్రీడాకారుల సత్తా





**అండర్-17 బాలికల జట్టుకు ఛాంపియన్‌షిప్..**

**అండర్-23 బాలుర జట్టుకు రన్నరప్ స్థానం**

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 09 సీమవార్త :** తిరుపతిలో ఆగస్టు 24 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్-2026 టైటిల్ పోటీల్లో సత్యసాయి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటారు. అండర్-17 బాలికల విభాగంలో సత్యసాయి జిల్లా బాలికల హాకీ జట్టు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా అండర్-23 బాలుర విభాగంలో జిల్లా బాలుర హాకీ జట్టు హోరాహోరీగా పోరాడి ద్వితీయ స్థానాన్ని సాధించి రన్నరప్‌గా నిలిచింది. జిల్లా స్థాయిలో శిక్షణ పొంది రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అభినందించారు. విజేతలైన బాలికల జట్టు, రన్నరప్‌గా నిలిచిన బాలుర జట్టు సభ్యులను శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో విజయం సాధించడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల మరింత పెరుగుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవసరమైన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు. అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్-2026లో సత్యసాయి జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా, బాలుర జట్టు రన్నరప్‌గా నిలవడం జిల్లాకు, ముఖ్యంగా ధర్మవరం ప్రాంతానికి గర్వకారణమని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని సత్యసాయి జిల్లా, ధర్మవరం పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులకు ఆకాంక్షించారు. విజయాలు సాధించిన క్రీడాకారులతో పాటు వారికి శిక్షణ అందించిన కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, క్రీడా సిబ్బంది, తల్లి దండ్రులను కూడా మంత్రి అభినందించారు. క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. క్రీడాకారులకు ప్రభుత్వం, సంబంధిత శాఖల ద్వారా అవసరమైన ప్రోత్సాహం అందిస్తూ మరింతగా ప్రోత్సహిస్తామని మంత్రి పేర్కొన్నారు.

# గాంధీ సర్కిల్ లో జర్నలిస్టుల నిరసన





**అక్రమ కేసులకు వ్యతిరేకంగా సీఐ కి వినతి**

**తాడిపత్రి, సెప్టెంబర్ 09 సాయంత్రం :** నంద్యాల జిల్లాలో జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ తాడిపత్రి పట్టణంలో జర్నలిస్టులు శాంతియుత నిరసన చేపట్టారు. తాడిపత్రి పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద జర్నలిస్టులు గుమిగూడి ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. “నిజం చెప్పడం నేరం కాదు.. ప్రశ్నించడం ప్రజాస్వామ్యం”, “జర్నలిజం ఈజ్ నాట్ ఏ క్రైమ్”, “స్వేచ్ మీడియా - బలమైన సమాజం”, “జర్నలిస్టులపై వేధింపులు ఆపాలి - మీడియా స్వేచ్ఛను కాపాడాలి” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను, అవినీతిని వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు డిమాండ్స్ ఈవిందంగా ఉన్నాయి జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. జర్నలిస్టులకు రక్షణ కల్పించి మీడియా స్వేచ్ఛను కాపాడాలి. అనంతరం గాంధీ సర్కిల్ నుంచి తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు జర్నలిస్టులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాడిపత్రి టౌన్ సీఐ ఆరోహణరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సీఐ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సీపీఐ నాయకులు, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాలు, ప్లైవుడ్ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలిపి నిరసనలో పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కులు, మీడియా స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని వారు స్పష్టం చేశారు. జర్నలిస్టులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టు సంఘం నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఘనంగా వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివా రెడ్డి 67 వ జన్మదిన వేడుకలు

**పులివెందుల సెప్టెంబర్ 9 (సీమ వార్త)** వై ఎస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు ఆ పార్టీ వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి 67వ జన్మదిన వేడుకలు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం అవరణం లో, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, యువ నాయకులు నాగెళ్ళ హర్ష వర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, లాయర్ హరినాథ్ రెడ్డి, యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు సునీల్ కుమార్, అధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కేకు ను ఆయన కట్ చేశారు. అలాగే పలువురు నాయకులు ఆయన కు జన్మదినం సందర్భంగా పూల బొకేలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ సాంబశివారెడ్డి అజాత శత్రువు అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు ఆయన ఆశాజ్యోతి అని వారు పేర్కొన్నారు. వంద సంవత్సరాలు ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. వేముల మండలం అభివృద్ధి ప్రదాత అని, ఆయన అధ్వర్యంలో మండలం అన్ని విధాలా అభివృద్ధి పతంలో నడిచింది అని పేర్కొన్నారు. అనంతరం ఆయన కి ఎంపీపీ చల్లా వెంకట నారాయణ వారి కుమారులు శివరామకృష్ణయ్య, సునీల్ కుమార్ లు శ్రీ కృష్ణుడు విగ్రహాన్ని జ్ఞాపిక అందజేశారు, పెద్ద ఎత్తున బాణసంచలు కాల్చారు. ఈ



కార్యక్రమంలో వీరితోపాటు వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, నరసింహ రెడ్డి, రామచంద్ర రెడ్డి, వెంకట రమి రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు పేరం గంగిరెడ్డి, ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ మండి మా పీ రా, వర్ర లక్ష్మిరెడ్డి, వర్ర మల్లిఖార్జున రెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి, మబ్బు చింతల పల్లి శివ శంకర్ రెడ్డి, శ్రీను, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ధర్మతేజ రెడ్డి, సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి, రామ సుబ్బారెడ్డి, బస్ సుబ్బారెడ్డి, నిరంజన్ రెడ్డి , ఇ సి మహేశ్వర్ రెడ్డి, నాగప్ప, రమణ, వేమనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, రాఘవ రెడ్డి, రమేష్ రెడ్డి, సోహైల్, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు ఝు

## స్థానిక సంస్థలఎన్నికలు, వినాయక చవితి ఉత్సవాలు,

**ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలి,**

**డీఎస్పీ బి వి జె రాజు,**



**తాడిమర్రి సెప్టెంబర్ 9 (సీమ వార్త)** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని డి.ఎస్.పి బీవిజే రాజు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆయన పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పాత కేసుల వివరాలు, వాటి పురోగతిపై ఎస్సై కృష్ణవేణి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని ప్రతి గ్రామంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

## నిజం గెలిచింది 53 దీపాలతో టీడీపీ నాయకులు సంఘీభావం

**టి.డి.పి. మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం**





**యాడికి సెప్టెంబర్ 09 ( సీమ వార్త )** మండల కేంద్రమైన యాడికి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కక్షపూరితంగా జరిగిందని ఆనాడు 53 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం నిజం గెలవాలంటూ అండగా నిలిచిందని చివరకు నిజమే గెలిచిందని చంద్రబాబు నిర్బంధం నుంచి విడుదలయ్యారు న్యాయస్థానాలలో అక్రమ కేసులకు ఎదురు దెబ్బ తగిలి నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ ప్రజలందరూ ఈరోజు నిజం గెలిచింది అని మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ తెలిపారు అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు మాట్లాడుతూ గత వై.సి.పి. ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జైల్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అని గత వై.సి.పి. ప్రభుత్వం లో టిడిపి నాయకులను కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో టి.డి.పి. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ చోరీల ముఠా అరెస్ట్‌లో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 09 సీమవార్త :** ఆలయ చోరీల ముఠాను అరెస్ట్ చేసి, 7 కేసులను ఛేదించడంలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందించారు. హెడ్ కానిస్టేబుల్ జాకీర్, హెడ్ కానిస్టేబుల్ దామోదర్, కానిస్టేబుల్ రాజప్ప కానిస్టేబుల్ ప్రవీణ్, హోంగార్డు రోషన్‌లు నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించారు. వీరి సమన్వయంతో నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు చోరీకి గురైన సొత్తును రికవరీ చేయడంలో పోలీసులు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, అవార్డులు అందజేశారు. కేసుల దర్యాప్తులో ఇదే విధమైన అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## వాహనాలను తనిఖీ చేసిన సీఐ శ్రీనివాస్



**నల్లమాడ:సెప్టెంబర్09 (సీమ వార్త):** మండల పరిధిలోని ఆర్.రామాపురం బాలయోగి గురుకుల పాఠశాల వద్ద శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం నల్లమాడ సీఐ శ్రీనివాస్ పోలీసు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు..మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,ఇన్సూరెన్స్,సీట్ బెల్ట్,అధిక లోడ్ తో వెళ్తున్న, త్రిబుల్ రీడింగ్,మద్యం తాగి వాహనాలను నడపడం వంటి వాటిపై ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాంటి వారిపై భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఈ తనిఖీలో సీఐ శ్రీనివాస్ తోపాటు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రాఘవేంద్ర,శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## నిసార్ యాసిన్ ఖాన్ ఆధ్వర్యంలో....వినాయక చవితి పోస్టర్ ఆవిష్కరణ



**నల్లచెరువు, సెప్టెంబర్ 9 సీమ వార్త.** మండల కేంద్రమైన నల్లచెరువు వీవర్స్ కాలనీలో వినాయక చవితి వేడుకలకు సంబంధించి సిమ్స్ హాస్పిటల్ ఎండీ, చీూచీ ఫౌండర్ నిసార్ యాసిన్ ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం వినాయక చవితి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కాలనీ వాసులు, యువత మరియు యూత్ లీడర్ బాబ్జాన్ ఆధ్వర్యంలో నిసార్ యాసిన్ ఖాన్‌కు ఘన స్వాగతం పలికారు. వీవర్స్ కాలనీ ప్రజల కోరిక మేరకు వినాయక విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని నిసార్ యాసిన్ ఖాన్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నిసార్ యాసిన్ ఖాన్ మాట్లాడుతూ, వినాయక చవితి కులమతాలకు అతీతంగా పెద్దలు, పిల్లలు కలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పిల్లాపాపలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వినాయక విగ్రహ ఏర్పాటుకు సహకరించిన వీవర్స్ కాలనీ పెద్దలు, యువత మరియు నిర్వాహకులకు నిసార్ యాసిన్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ బాబ్జాన్, హోటల్ రాంప్రసాద్, చేనేత మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పూలకుంట మహమ్మద్, వార్డు మెంబర్లు శంకర, అల్లుగుండు చంద్ర, బాబ్జాన్ తదితరులతో పాటు వీవర్స్ కాలనీ వాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందులలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల చర్యలు



**పులివెందుల సెప్టెంబర్ 9 సీమ వార్త** పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణంలోని పూలంగ్గళ్ల సర్కిల్ నుంచి సెంట్రల్ బౌలేవార్డ్, వైఎస్సార్ సర్కిల్ వరకు ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వాహనాల పార్కింగ్, దుకాణాల ఆక్రమణలపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు.ప్రధాన రహదారికి అడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయడంతో పాటు,కొంతమంది దుకాణదారులు తమ దుకాణాల ముందు సామాన్లను రోడ్డుపైకి తీసుకొచ్చి వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ నేపథ్యంలో పులివెందుల పట్టణ సీఐ పురుషోత్తమరాజు,ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు పోలీసు సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిలో పర్యటించారు.రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని వాహనదారులకు సూచించారు. అదేవిధంగా దుకాణాల ముందు రోడ్డుపైకి సామాన్లు పెట్టి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యాపారులను పోలీసులు హెచ్చరించారు. దుకాణాల పరిధిని దాటి రోడ్డుపైకి సామాన్లు పెట్టడం, వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని తెలిపారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్‌కు పదేపదే అంతరాయం కలిగిస్తే తదుపరి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేలా చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. వ్యాపారులు కూడా తమ దుకాణాల ముందు రహదారిని ఆక్రమించకుండా సహకరించాలని కోరారు.

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.





-పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య చైతన్య దీపికలు

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త తులసి రెడ్డి

**పులివెందుల సెప్టెంబర్ 9 (సీమ వార్త):** పురాణ ఇతిహాసాలు మన సమాజానికి దిక్సూచికలని, నిత్య చైతన్య దీపికలని, భాగవతం ఒక మోక్ష శాస్త్రం అని,భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో తొండూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో భాగవత సప్తాహ పఠన యజ్ఞము ఆధ్యాత్మిక శోభతో జరుగుతూ ఉంది. చివరి రోజైన బుధవారం రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం కాగా, మహాభారతం ఒక నీతి శాస్త్రం కాగా, మహాభాగవతం ఒక మోక్ష శాస్త్రము అని అన్నారు. 12 స్కందాలతో,335 అధ్యాయాలతో 18 వేల శ్లోకాలతో వ్యాసమహర్షి సంస్కృతంలో మహాభారతాన్ని రచించగా,దానిని తెలుగులో ఆంధ్రీకరించి సహజకవి బమ్మెర పోతనామాత్యుడు తెలుగువారికి అందించారు.ఇది తెలుగు వారికి లభించిన గొప్ప వారసత్వపు ఆధ్యాత్మిక ఆస్తి. శ్రీ మహావిష్ణువు దశావతారాల వర్ణానా వైభవమే భాగవతం. ప్రహ్లాదుడు, ధృవుడు, ముచి కుందుడు,అంబరీషుడు, కుచేలుడు మొదలగు భాగవతోత్తముల గాధల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రం.భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో వారం రోజులపాటు పఠించినా,ఆలకించినా, నిర్వహించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.కలియుగ ఆరంభంలో పవిత్ర గంగా నది తీరాన శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు తొలిసారిగా భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించారు. తత్ ఫలితంగా పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.అటువంటి పవిత్రమైన కార్యక్రమాన్ని పులివెందుల భాగవత భక్త సమాజం తొండూరుమండల కేంద్రంలో నిర్వహించడం అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు శివ మోహన్ రెడ్డి, సీనియర్ రాజకీయ నాయకులు కృష్ణం గారి పల్లి భాస్కర్ రెడ్డి, పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి,ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, సమన్వయకర్త గంగిరెడ్డి, కార్యనిర్వాకులు నారాయణరెడ్డి, కార్యదర్శి రంగనాథం, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్త బి. గంగిరెడ్డి, దాతలు బూచుపల్లి గంగిరెడ్డి,జయమ్మ,బూచుపల్లి బాల నారాయణరెడ్డి, భాగవతులు ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాగలాపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

......53 కొవ్వొత్తులతో టీడీపీ నిరసన

......అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో సందడి చేసిన నాగలాపురం.

.....చంద్రబాబుకు సంఘీభావంగా 53 కొవ్వొత్తులతో టీడీపీ శ్రేణుల నిరసన



**డి.హీరేహాల్, సెప్టెంబర్ 9, సీమవార్త:** డి.హీరేహాల్ మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాయదుర్గం ఎమెల్యే కాలువ శ్రీనివాసులు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.24 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించారు. అలాగే నాగలాపురం--తిమ్మలాపురం గ్రామాల మధ్య రూ.1.57 కోట్ల వ్యయంతో నిర్మించిన తారురోడ్డు బ్రిడ్జిని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగలాపురం గ్రామానికి చెందిన సుమారు 1,310 మంది రైతులకు, కాదలూరు గ్రామపంచాయతీ పరిధిలోని 998 మంది రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను రాయదుర్గం ఎమెల్యే కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. నూతన పాస్‌పుస్తకాలు అందుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. 53 కొవ్వొత్తులతో టీడీపీ నిరసన గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి 53 రోజులపాటు జైలులో నిర్బంధించిన ఘటనను గుర్తుచేస్తూ నాగలాపురంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు 53 కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. చంద్రబాబుకు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు కాదలూరు మోహన్‌రెడ్డి, చర్లపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున, క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి గంగాధర్, టీడీపీ సీనియర్ నాయకుడు తలారి నారాయణస్వామి, హనుమాపురం తిమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకటేశులు, కె.సి.హనుమంతప్ప, మాజీ సర్పంచ్ మల్లికార్జున గౌడ, చర్లపల్లి హేమారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్.గోవింద్, స్టోర్ డీలర్ శీన నరసింహులు, సంగప్ప, మాకాశి వెంకటేశులు, పులకుర్తి మాజీ సర్పంచ్ దొనప్ప, దొడగట్ట రామాంజనేయులు, మల్లికేతి మగ్రిస్వామి తదితరులు పాల్గొన్నారు. రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అక్రమ అరెస్టుకు మూడేళ్లు.. నిజం గెలిచిన వేళ విజయోత్సవం

....బాబు అక్రమ అరెస్టు రోజును గుర్తు చేసుకుని అనంతపురంలో క్యాండిల్ లైటింగ్.

.... పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్.





**అనంతపురం, సెప్టెంబర్ 9 సీమ వార్త.** అనంతపురం నగరంలోని స్థానిక కేంద్ర గ్రంథాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమ అరెస్టు చేసిన రోజుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్యాండిల్స్ వెలిగించి విజయోత్సవాన్ని నిర్వహించారు.ఆనాడు చంద్రబాబు నాయుడిపై జరిగిన అరెస్టును నిరసిస్తూ దీపాలు వెలిగించి ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆనాడు జరిగినది అక్రమ అరెస్టు అని, ఈనాడు నిజం గెలిచిందని పేర్కొంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ప్రజల ఆశీర్వాదంతో చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా పాలన సాగిస్తున్న నేపథ్యంలో, ఆనాటి ఘటనను గుర్తు చేసుకుంటూ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. "నిజం గెలిచింది" అంటూ నినాదాలు చేస్తూ క్యాండిల్స్ వెలిగించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వడ్డే వెంకట్, వాణిజ్య అధికార ప్రతినిధి కూచి హరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిజమే గెలిచింది కి మూడేళ్లు.

....చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు

....కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన టీడీపీ నాయకులు

..... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.



**గోరంట్ల: సెప్టెంబర్ 9 సీమ వార్త.** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోరంట్ల పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి, చంద్రబాబు అరెస్టు సమయంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడిపై అప్పటి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులపాటు జైల్లో ఉంచిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనాడు పెద్ద ఎత్తున పోరాటం చేశాయని తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టు జరిగిన చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశామని నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన యస్ ఐ. రాజ్ కుళ్లాయప్పలి





**రొద్దం సెప్టెంబర్ 09(సీమవార్త )**పొక్సో చట్టాము పై మండల కేంద్రములోని జూనియర్ కాలెజ్ విద్యార్థులకు మండల యస్ ఐ రాజ్ కుళ్లాయప్ప అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ ద్వారా రొద్దం మండల కేంద్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన అవగాహనా సదస్సు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంతో పాటు మహిళలు, పిల్లల రక్షణ మరియు చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడం ముఖ్యమైనది అని యస్ ఐ తెలిపారు. లి మహిళలు మరియు పిల్లల భద్రత సమాజంలో మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలు మరియు వాటి పట్ల వహించాల్సిన జాగ్రత్తలను శక్తి టీమ్ వివరించింది. లి పిల్లలపై జరిగే లైంగిక వేధింపులను నిరోధించే పోక్సో చట్టం గురించి, నేరాలకు పాల్పడితే ఎదురయ్యే తీవ్రమైన చట్టపరమైన పరిణామాలను స్పష్టం చేశారు. లి నైతిక విలువలు మరియు క్రమశిక్షణ పాఠశాల మరియు కళాశాల వాతావరణంలో ఎలా నడుచుకోవాలి, భవిష్యత్తును ఎలా మలుచుకోవాలి అనే అంశాలపై దిశానిర్దేశం చేశారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మరియు పెద్దలను గౌరవించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. మోటారు వాహన చట్టాలు (బాలురకు) మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, మోటారు వాహన చట్టాల నిబంధనలు మరియు ఉల్లంఘిస్తే పడే శిక్షల గురించి అవగాహన కల్పించారు. లి అత్యవసర సహాయక నంబర్లు: 100 / 112: అత్యవసర పోలీసు సహాయం కోసం. లి 1098: చైల్డ్ హెల్ప్ లైన్ (పిల్లల సంక్షేమం మరియు రక్షణ కోసం). 1930 సైబర్ నేరాల బారిన పడితే వెంటనే ఫిర్యాదు చేయాల్సిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తమ హక్కులు, బాధ్యతలు మరియు అత్యవసర సమయాల్లో చట్టపరమైన సహాయం ఎలా పొందాలో పూర్తి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, శక్తీ టీమ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## బెంగళూరులో బాలకృష్ణ భార్య....వసుంధరతో భేటీ అయిన నిమ్మల విద్యాధరణి.



**గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త** కర్ణాటక రాజధాని బెంగళూరు సిటీలో హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణ భార్య వసుంధర ను గోరంట్ల మాజీ ఎంపీపీ, దేవాంగ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిమ్మల విద్యాధరణి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిమ్మల విద్యాధరణి మర్యాద పూర్వకంగా కలిసి వసుంధర కు పూల బొకేతోపాటు చిరు కానుక ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు మధ్య పలు విషయాలు చర్చించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఋషభ దేవుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

-----దారి దోపిడీకి సిద్ధమవుతున్న 11 మందిని అదుపు లోకి తీసుకున్న పోలీసులు

-----2 బొలెరో పికప్ వాహనాలు, 6 మారణాయుధాలు, ?8.50 లక్షల నగదు స్వాధీనం

------ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**లేపాక్షి సెప్టెంబర్ 9 సీమ వార్త** : హిందూపురం పట్టణ శివారులో హైవేపై దారిదోపిడీకి సిద్ధమవుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, హిందూ పురం అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వ హించారు. బుధవారం ఉదయం హిందూపురం టౌన్‌లోని సింగిరెడ్డిపల్లి శివారులో శిరా--కొడిగెనహళ్లి నేషనల్ రహదారి 544 ఈ పై వద్ద కొంతమంది వ్యక్తులు అనుమా నాస్పదంగా మారణాయుధాలతో సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అం దింది. సమాచారం మేరకుహిందూపురం వన్ టౌన్ సీఐ జె. ప్రసాద్ బాబు, హిందూపురం రూరల్ అప్గ్రేడ్ సీఐ శ్రీ సి.ఆంజనేయులు, జనార్ధన్ హిందూపురం 2 టౌన్ సీఐ అబ్దుల్ కరీం, వన్ టౌన్ ఎస్ఐ ఎం. రాజేష్, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదు పులోకి తీసుకు న్నారు. విచారణలో నిందితులు హైవేపై రవాణా అవుతున్న పందుల లోడును దారి కాచి పందు లను దొంగిలిం చేందుకు సిద్ధమై నట్లు వెల్లడైంది. వీరి వద్ద నుండి మారణాయుధాలు, దాడికి ఉపయోగిం చేందుకు వాహ నాల్లో ఉంచుకున్న రాళ్లు, ఖాళీ కూల్‌డ్రింక్ సీసాలు స్వాధీనం చేసుకు న్నారు. అరెస్టయిన నిందితులు ఎరికల చంద్రశేఖర్, సాకే రాజేష్, ఎరికల రమేష్, వెంకటేష్ బొంగలి, బెస్త రాకేష్ ఏ రాఖి, సాకే మహేష్, ఎరికల గంగన్న, నడిమిండ్ల లక్ష్మణ్, ఎరికల సునీల్ కాకోడు, జె. రోహిత్ పిల్లి, వెంకటేష్ చెవు లోడు స్వాధీనం చేసుకున్న సొత్తు 2 బొలెరో పికప్ వాహనాలు,6 పిడి బాకులు దాడికి ఉపయోగిం చేందుకు వాహనాల్లో ఉంచుకున్న రాళ్లు 20 ఖాళీ కూల్‌డ్రింక్ సీసాలు,8,50,000 నగదు,పలు పాత నేరాల్లో ప్రమేయం విచారణలో నిందితులు గతంలో అనంతపురం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన దొంగత నాలు, పోలీసులపై దాడి, హత్యా యత్నం తదితర కేసుల్లో తమ ప్రమేయాన్ని వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపారు. గత నెల 27 రాత్రి హిందూపురం టౌన్ దండు రోడ్డులోని ఎరికల నాగభూ షణం ఇంటి వద్ద 10 పందులను దొంగిలించిన కేసులో కూడా వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డోన్--గుత్తి రహదారిలో పెట్రోల్ బంక్ వద్ద దొంగత నానికి ప్రయత్నిస్తూ, పట్టుకునేందుకు వచ్చిన పోలీసులపై కూడా దాడి చేసినట్లు విచార ణలో వెల్లడైనట్లు పోలీసులుతెలిపారు. నిందితులపై నమోదైన ముఖ్యమైన కేసులుహిందూపురం వన్ టౌన్, ఉరవకొండ, తాడిపత్రి టౌన్, తాడిపత్రి రూరల్, గుంతకల్లు రూరల్, కసాపురం, ఎల్ల నూరు,కళ్యాణదుర్గం అర్బన్, డోన్ రూరల్, అమరా పురం, నల్లమాడ, బుక్కరాయసముద్రం తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు, పోలీసులపై దాడులు, హింసా త్మక నేరాలకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన నిందితులను తదుపరి చట్టప రమైన చర్యల నిమిత్తం జ్యుడిషి యల్ కస్టడీకి తరలించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన హిందూపురం వన్ టౌన్ సీఐ జె. ప్రసాద్ బాబు,హిందూపురం రూరల్, అప్గ్రేడ్ సిఐలు సి.ఆంజనేయులు, జనార్ధన్, హిందూపురం వన్ టౌన్ ఎస్ఐ ఎం. రాజేష్, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిం చారు.

## వార్డులో జనసేన జోరు..

....ప్రజా సమస్యలపై ఫోకస్!

వాణివీధిలో వీర మహిళలతో ఆత్మీయ సమావేశం ---

....స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చ





**కదిరి, సెప్టెంబర్ 9: సీమ వార్త** కదిరి నియోజకవర్గంలోని కదిరి పట్టణం వాణివీధిలో జనసేన పార్టీ నాయకులు సుదర్శన్ ఆహ్వానం మేరకు బుధవారం సాయంత్రం వాణివీధికి చెందిన వీరమహిళలు, నాయకులు సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుల చలపతి ఆధ్వర్యంలో, నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం, ప్రజలతో మమేకం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల విస్తరణ తదితర అంశాలపై నాయకులు కార్యకర్తలతో చర్చించారు. అనంతరం వార్డులోని ప్రజలను కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని.. వాటి పరిష్కారానికి కృషి చేయడమే జనసేన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. "ప్రజల సమస్యలే మా ఎజెండా.. పరిష్కారమే మా లక్ష్యం"సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గోరంట్ల ప్రభుత్వ బాలికల హైస్కూల్లో... లైవ్ ప్రోగ్రాం.

.... సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

**గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త** పౌష్టిక ఆహార ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన పెంచేందుకు రాష్ట్రీయ పోశం మష్మ? ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఆవరణలో వారణాసి నుంచి జాతీయ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాలను విద్యార్థులు తిలకించేలా ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా అంగన్వాడి కేంద్రాల్లో తాజా వేడి భోజనం, ప్రోటీన్లతో కూడిన ఆహారం, సమాజ భాగస్వామ్యంలో జవాబుదారీతనం, బాల్య వికాసానికి ప్రారంభ ప్రేరణ, మాతృ వందన యోజన వంటి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## అక్రమ నిర్బంధంపై దీపాల నిరసన

- చంద్రబాబు కోసం తాడిపత్రిలో జేసీ దీపోత్సవం




**తాడిపత్రి, సెప్టెంబర్ 09 సీమ వార్త** : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం 53 రోజుల పాటు అక్రమంగా నిర్బంధించిన తీరుకు నిరసనగా, న్యాయం గెలిచినందుకు గుర్తుగా తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దీపాల నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసం వద్ద 53 దీపాలను వెలిగించి "నిజం గెలిచింది" అనే సందేశాన్ని చాటారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు పై జరిగిన అక్రమ నిర్బంధం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా చివరికి నిజం, న్యాయమే గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అదే విషయాన్ని మరోసారి చాటిచెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఖ

## నల్లమాడలో టిడిపి'నిజం గెలిచింది'కార్యక్రమం



**నల్లమాడ:సెప్టెంబర్09 (సీమ వార్త)**: మండల కేంద్రంలోని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి నాయకులు కలిసి నిజం గెలిచింది కార్యక్రమం నిర్వహించి సత్యమ్మ దేవాలయంలో కొవ్వొత్తులను వెలిగించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ తో పాటు హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, కనుముక్కల లక్ష్మన్న మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ తోనే అప్పటి వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పడిందని, చంద్రబాబు అరెస్ట్ ఘటనను ప్రజలు ఇప్పటివరకు మర్చిపోలేదని,ఆయన న్యాయ పోరాటంతో నిజం గెలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ బాబావలి,గుండ్రా శివారెడ్డి, పాపారాయుడు,ఎస్. కేశవరెడ్డి,ఏఎల్. నరసింహులు,ఆర్కే రామకృష్ణ,ఏపీ కేశవరెడ్డి, నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు.....రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఘన సన్మానం



**గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త.** 2026 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన గోరంట్ల మండలానికి చెందిన డి ఈశ్వర్ రెడ్డి, జి రామచంద్రప్ప, పి రవీంద్రారెడ్డి ,దొడ్డం రవీంద్రనాథ్ ,హర్షవర్ధన్ రెడ్డి, శ్రీమతి అనసూయ ,ఎస్ మనోజ్ కుమార్ మరియు ఏ వెంకట నర్సప్పలకు గోరంట్ల రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ చేసే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రఘురాం రెడ్డి అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు అదేవిధంగా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అందుకు ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో జేఏసీ సలహాదారులు జనార్దన్ రెడ్డి కృష్ణారెడ్డి గోవిందరెడ్డి మరియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వర్ రెడ్డి దామోదర్ రెడ్డి సంఘ సభ్యులు రమణారెడ్డి సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మోహన్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి నరేందర్ రెడ్డి రంగారెడ్డి గోపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జై సింహ శ్రీరాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం :

..... జనసేన నాయకులు...రాయచూరు జగదీష్ కుమార్




**అనంతపురం సెప్టెంబర్ 9 సీమ వార్త.** జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలోని స్థానిక అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ నందు స్థానిక సంస్థల ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ , శివశంకర్, రామ్ తల్లూరి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కష్టించి పనిచేసిన జన సైనికులు, వీర మహిళలకు స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం అని తెలియజేశారు,ప్రజలతో మమేకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమన్వయ కమిటీ సభ్యులు రాయచూరు జగదీష్ కుమార్ గారు జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ గారితో కలిసి పాల్గొనడం జరిగింది

## దూరమైన జనసైనికుడు... ఆ ఫ్యామిలీకి దగ్గరైన జనసైనికులు.

**....33 వేలు ఆర్థిక సహాయం అందజేసిన గోరంట్ల జనసేన నాయకులు**



**గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త** గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గత ప్రభుత్వంలో జనసేన పార్టీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన వెంకటేష్ నిన్నటి రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గోరంట జనసేన నాయకులు బుధవారం కమ్మలవాండ్లపల్లి గ్రామంలో వెంకటేష్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు 33 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అలాగే ఆ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది ఈ ఆర్థిక సహాయానికి గోరంట్ల మండల జనసేన నాయకులతో పాటు పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ కూడా తన వంతు సహాయం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్ ఉమ్మడి అనంతరం జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటేష్ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యుడు పి వెంకటేష్ గోరంట్ల మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్ వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్ నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్ మండల నాయకులు గాజుల రమేష్ శివ దేవుల చెరువు రమేష్ రాజు నరేష్ సురేష్ సింగిరెడ్డిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక విగ్రహాలు ఏర్పాటుపై....ఆన్లైన్ లో అప్లై చేసుకోండి.

**.... ఐదు రోజుల లోపు నిమజ్జనం ఉండాలి... ఊరేగింపులో డీజే నిషేధం.**



**గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త.** గోరంట్ల మండల వ్యాప్తంగా పవిత్ర వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకునే వాళ్ళు ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని ఆ కాపీని స్థానిక పోలీసులకు అందజేయాలని గోరంట సిఐ బోయ శేఖర్ తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాట్లు నిబంధనలు తప్పకుండా పాటించాలని అందులో ప్రధానంగా ఏర్పాటు చేసిన విగ్రహాలు ఐదు రోజుల లోపు నిమజ్జనం చేయాలని, ఊరేగింపులో డీజేలు వాడ రాదని ఆయన తెలిపారు. ఉత్సవాల నిర్వహణపై మండపాల నిర్వాహకులకు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందరూ తప్పకుండా హాజరుకావాలని బాయ్ శేఖర్ తెలిపారు.

## పంకా " పగబట్టి... నిజాయితీకి సంకెళ్ళేసి మూడేళ్లు..!!






-మొదటిపేజీ తరువాయి
కోర్టులు సైతం సీఎం చంద్రబాబు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని తీర్పునివ్వడంతో, జగన్ పెట్టిన తప్పుడు కేసుల నుంచి సీఎం చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకొచ్చారన్నారు. ఎప్పటికైనా నిజం, ధర్మమే గెలుస్తుందని సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టు రుజువు చేసిందన్నారు. జగన్ ఎన్ని రాజకీయ కుట్రలు చేసినా, అక్రమంగా జైల్లో నిర్బంధించినా వెనుకంజ వేయలేదని, ప్రజల పక్షానే సీఎం చంద్రబాబు నిలిచారని అన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబు విడుదల కోసం పరితపించిన రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు, విదేశాలకు చెందని ఎన్ఆర్ఐలకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు తావేలేదన్నారు. చింత చచ్చినా పులుపు చావనట్లు ప్రజలు గుణపాఠం చెప్పినా, జగన్ బుద్ధి మారడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న జగన్ తన నీలిమీడియాలో తప్పుడు వార్తలు ప్రచురిస్తూ విషం కక్కుతున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడును, కూటమి ప్రభుత్వాన్ని అబాసుపాల్జేసేలా కుట్ర పన్నుతున్న గొడ్డలి పార్టీకి, జగన్ కు స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌమార దశలో పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన.





**...మండలపల్లి హైస్కూల్లో.... లైవ్ వెబ్ కాస్ట్ ప్రోగ్రాం.**

**.... ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.**

**గోరంట్ల సెప్టెంబర్ 9: సీమ వార్త** మండలంలోని మండలపల్లి హైస్కూల్‌లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో మండలపల్లి హైస్కూల్‌లో లైవ్ వెబ్‌కాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారణాసిలోని రుద్రాక్ష్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన జాతీయ స్థాయి పోషణ్ మాహ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైస్కూల్ విద్యార్థులు, మండలపల్లి గ్రామ మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి లైవ్‌లో వీక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కౌమార దశలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ వయస్సులో శారీరకంగా, మానసికంగా వేగంగా ఎదుగుదల జరుగుతుందని, అందువల్ల ప్రోటీన్లు, ఐరన్, కాల్షియం, విటమిన్లు, ఖనిజ లవణాలు వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పులు, శనగలు, పెసలు, చిరుధాన్యాలు, పాలు--పాల పదార్థాలు, గుడ్డు లేదా అందుబాటులో ఉన్న ప్రోటీన్ ఆహారాలు, తాజా పండ్లు మరియు కూరగాయలు తీసుకోవాలని, అల్పాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని వివరించారు. అధికంగా జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్స్, శీతల పానీయాలు తీసుకోవడం తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా కౌమార బాలికల్లో రక్తహీనత (అనీమియా) నివారణకు ఐరన్‌తో కూడిన ఆహారం తీసుకోవడం, ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రలను వైద్య సిబ్బంది సూచన మేరకు తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదే విధంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు సమతుల్య ఆహారం, తల్లి--శిశు సంరక్షణ, తొలి 1,000 రోజుల పోషణ ప్రాముఖ్యత, పిల్లల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వంటి అంశాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పూరక పోషకాహారం హాట్ కుక్డ్ మీల్స్ తదితర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు."పోషణ్ సే సుపోషిత్ భారత్" అనే సంకల్పంతో నిర్వహిస్తున్న పోషణ్ మాహ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, పోషకాహార లోపం లేని ఆరోగ్యవంతమైన సమాజం, సుపోషిత్ భారత్ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ప్రభావతి , దుర్గాదేవి హైస్కూల్ విద్యార్థులు, ఖాజాపురం గ్రామ మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు సౌమ్య , చంద్రకళ ,పద్మలత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుల నుంచి విముక్తికి మూడేళ్లు.. నిజం గెలిచింది

**-చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వేధించారు.**

**- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు టీడీపీ పోరాడింది**

**- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**






**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 9 సీమవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులో ఆయన 53 రోజులు జైలులో గడిపిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా కళ్యాణదుర్గంలో టీడీపీ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' నినాదంతో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని టీ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, అనంతరం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడిని నిర్బంధించిన రోజు రాష్ట్ర రాజకీయ చరిత్రలో అత్యంత దారుణమైన రోజుల్లో ఒకటని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడిని నిర్బంధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. చంద్రబాబుపై నమోదైన కేసులను న్యాయస్థానాల్లో నిరూపించలేకపోవడంతో చివరకు కేసు కొట్టివేయబడిందని, ఇది 'నిజం గెలిచిందనే' విషయానికి నిదర్శనమని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కూడా అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. జైలులో కనీస వసతులు కూడా కల్పించకుండా చంద్రబాబును తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, ఆయన ప్రాణాలకు ముప్పు కలిగేలా కుట్రలు జరిగాయని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాకు కృష్ణా జలాలను తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి కూడా ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తోందన్నారు. గత పాలకులు ప్రజలను చులకనగా చూశారని విమర్శించిన అమిలినేని.. "ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం" అనే ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తోందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఖ

## ధర్మవరంలో నూతన యోగ సాధన మందిరం ప్రారంభం

**యోగా నిత్య జీవన విధానంగా మారాలి..**

**ఆరోగ్యకర సమాజ నిర్మాణమే లక్ష్యం: మంత్రి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 09 సీమవార్త :** పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ టెర్రస్‌పై ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన మందిరాన్ని రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి,ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ యోగా గురూజీ భీష్మయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు మూడున్నర దశాబ్దాలుగా యోగా సాధన చేస్తూ అనేకమంది యోగా సాధకులను తయారు చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న గురూజీ భీష్మయ్యను అభినందించారు.యోగా మందిరంలో ప్రశాంతమైన వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని,జ్ఞానం,కరుణ,అహింసకు ప్రతీకలైన గౌతమ బుద్ధుడు,స్వామి వివేకానందుల చిత్రాలు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు.మందిరాన్ని ఏర్పాటు చేసిన గాజుల సోమశేఖర్ రెడ్డి,వారి మిత్రబృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భారతీయ సంస్కృతిలో యోగా, ప్రాణాయామం,ఆయుర్వేదానికి వేల సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందిందని తెలిపారు.యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత,ఏకాగ్రత,వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయవచ్చన్నారు.యోగా కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవానికే పరిమితం కాకుండా నిత్య జీవన విధానంలో భాగం కావాలన్నారు.రాష్ట్రంలో యోగాను ఇంటింటికీ తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని,గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలో యోగా సాధనను విస్తరించేందుకు ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు.ధర్మవరం పట్టణంలో ఇప్పటికే సుమారు 13 యోగా కేంద్రాలు పనిచేస్తున్నాయని చెప్పారు.ఆయుష్ వైద్య విధానాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని మంత్రి తెలిపారు.2014 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ రంగానికి సుమారు రూ.109 కోట్లు ఖర్చు కాగా,2024 తర్వాత కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సుమారు రూ.435 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు.అనేక ఆయుష్ డిస్పెన్సరీలను ఆధునీకరించడంతో పాటు 150 కొత్త డిస్పెన్సరీలను ప్రారంభించామని తెలిపారు.ధర్మవరం ప్రాంతానికి ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరైందని ,ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.గుంటూరు సమీపంలో రూ.100 కోట్లతో సెంట్రల్ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ యోగా అండ్ నేచురోపతి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు.అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే ముందుగానే వ్యాధులను గుర్తించి నివారించే ప్రిడిక్టివ్,రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు.యోగా,ప్రాణాయామం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు తగ్గడంతో పాటు ప్రభుత్వంపై వైద్య వ్యయ భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. అశ్వగంధ,తిప్పతీగ,మునగాకు,ఉసిరి వంటి ఔషధ మొక్కల ప్రాధాన్యతను ప్రజలు గుర్తించాలని సూచించారు.ఔషధ మొక్కల సాగును రైతుల్లో ప్రోత్సహిస్తున్నామని,ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతులకు భవిష్యత్తులో ఆదాయ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.2047 నాటికి వికసిత్ భారత్,రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని,ఈ లక్ష్య సాధనలో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు.ఆరోగ్యం ఉంటేనే సంపద,సంతోషం ఉంటాయని,యోగా కేవలం వ్యాయామం కాదు.. ఆరోగ్యకరమైన జీవన విధానమని,ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి,ధర్మవరం యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి,సత్యసాయి జిల్లా క్రీడల అధికారి కిషోర్,సత్రసాల ప్రసన్నకుమార్,బంధనాతం సూర్యప్రకాష్,ఓంశాంతి సిస్టర్ రాధమ్మ, కట్టారవికుమార్,కోనాపురం సాయిప్రసాద్,ఈశ్వరయ్య,పవన్ నాయక్,యోగ గురువులు, యోగ సాధకులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొరూరూ -వెంకటేశ్వర పల్లి, వరంగల్ బస్సు సర్వీస్ ప్రారంభం

### గ్రామ సర్పంచ్ సంకినేని సారయ్య

**రాయపర్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,ఎస్సీ కాలనీ, శ్రీనగర్ తండా సుభాష్ తండా, శివరాంపురం క్రాస్ రోడ్ మార్గంలో నూతన పీ జీ ఆర్టిసి ఎక్స్‌ప్రెస్ బస్సు సేవలు బుధవారంప్రారంభమయ్యాయి.
అని బస్ సర్వీస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సంకినేని సారయ్య తెలిపారు.
ఈ సందర్భంగాసంకినేని సారయ్య గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ మంద రాజు వార్డు మెంబర్లు గుబరేణుక సుధా గాని నారాయణ భూక్య కాంతమ్మ,తేజవత్ అనిత టెంకాయ కొట్టి బస్సు సేవలను ప్రారంభించారు. కొత్త బస్సు సేవలతో వెంకటేశ్వర్ పల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది.ప్రజల సౌకర్యం కోసం ఈ బస్సు సేవను అందుబాటులోకి తీసుకువచ్చిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి



కి మరియు టీ పి సీ సీ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు కి టి జి ఆర్ టి సి అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఅతిథులుగా మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి డాక్టర్ రాజేందర్ రెడ్డి ,గ్రామ అధ్యక్షులు రవీందర్ పై ఏ సి ఎస్ డైరెక్టర్ నకిరెడ్డి రాజి రెడ్డి గ ఎంపీటీసీ భూక్య గోపనాయక్ , కుందూరు సతీష్ రెడ్డి , శివరామపురం గ్రామ సర్పంచ్ హేమలత రతనాకర్ రెడ్డి, కనుకుంట్ల మంజుల ఉప సర్పంచ్ భూక్య లక్ష్మణ్ గ్రామ నాయకులు, మంద యాకయ్య , మరియు నకిరెడ్డి రాజు గారు, ఎస్ రెడ్డి మోహన్ మంద సాయి రెడ్డి ,తేజవత్ సంతోష్ ,మరియు భూక్య బిక్షం, ఆవు నూరి శ్రీను, గూబ శ్రీనివాస్ , గూబ అశోక్, సంకినేని సమ్మయ్య, చెరుపల్లి శ్రీనివాస్, భూక్య యాకుబ్ , కొనకటి సంపత్, కొనుకటి మహేందర్ మంద రమేష్, గ్రామ పెద్దలు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలు

### ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలి
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ** : తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, కాళోజీ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ తెలంగాణ ఆత్మను, ప్రజల జీవనాన్ని, సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలుగు మాత్రమే కాకుండా ఉర్దూ, హిందీ, మరాఠీ, ఆంగ్లం, తదితర భాషల్లో కూడా కవితలు రచించిన బహుభాషా కోవిదుడిగా కాళోజీ నిలిచారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజా కవిగా కాళోజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాళోజీ చేసిన కృషి అందరికీ ఆదర్శమని అన్నారు. కాళోజీ సేవలను



గుర్తించిన భారత ప్రభుత్వం 1992లో పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా సేవలందించిన కాళోజీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. జీవితాంతం మానవతా విలువలను ఆచరించిన కాళోజీ, మరణానంతరం కూడా తన అవయవాలను దానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కాళోజీ ఆశయాలు, మానవతా దృక్పథం, సామాజిక న్యాయం కోసం చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం, అధికారులు, సర్పంచులు, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. పలువురు సర్పంచులు కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకుంటూ, తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు చేసిన విశిష్ట కృషిని కొనియాడారు. కాళోజీ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ గౌసియా బేగం, ఇతర విద్యా శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు మండలాల సర్పంచులు, సాహితీవేత్తలు, ఐడీఓసీ సిబ్బంది, పాఠశాల విద్యా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు ,

### డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట :** కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై నర్సంపేట పట్టణంలోని 23, 24వ వార్డులకు చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా దేశంలోని కోట్లాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.నర్సంపేట నియోజకవర్గంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ,ఉచిత వైద్య సేవలు, కంటి వైద్య శిబిరాలు, పేదలకు సహాయం, విద్యార్థులకు చేయూత వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుత్రపు సరిత ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన



నాయకులు, కార్యకర్తలకు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసౌజుల బ్రమ్మచారి కి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం కల్పిస్తామని, ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు.నర్సంపేటలో బీజేపీకి రోజురోజుకూ ప్రజల మద్దతు పెరుగుతోందని, రాబోయే రోజుల్లో మరింత మంది వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ప్రజా సేవే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు.బిజెపి పార్టీలో చేరిన వారి పేర్లు 23 వ వార్డ్ నుండి మోటూరి కాశీనాథం,వెంగపండ్ల రాకేష్,పెసరి కార్తికేయ, నాంపల్లి శ్రీనివాస్,24 వ వార్డు నుండి మేకల రవి,కందుకూరి మహేష్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ జూలూరు రోజా రాణి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డపల్లి నరసింహా రాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి అధ్యక్షులు తడుక వినయ్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు,బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ,బచ్చు వెంకన్న, సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,పట్టణ నాయకులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు,పొనుగోటి రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

# ముసినెపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడించిన సర్పంచులు

### సర్పంచుల హక్కుల కోసం ఐక్య పోరాటం

**ములుగు** : ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్ ఇంచర్ల సర్పంచ్ ముసినెపల్లి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా లోని 10మండలాలకు చెందిన సుమారు 130 మంది సర్పంచులు ములుగు కలెక్టరేట్ ను ముట్టడించారు.ఈ సందర్భంగా సర్పంచుల ప్రధాన డిమాండ్ అయిన ఉప సర్పంచులకు ఉన్న చెక్ పవర్‌ను వెంటనే రద్దు చేసి,గ్రామ పంచాయతీల పరిపాలనలో సర్పంచుల అధికారాలను బలోపేతం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముసినెపల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధి,ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలంటే సర్పంచులకు పూర్తి బాధ్యతతో పాటు తగిన అధికారాలు ఉండాలని సర్పంచుల ఫోరం స్పష్టం చేసింది.ఈ సమస్యను త్వరలో మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి సర్పంచుల



సమస్యలపై వినతిపత్రం సమర్పించి, పరిష్కారం కోసం ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియ జేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికోసం సర్పంచుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ల్యాద శ్యామ్ రావు,ఉపాధ్యక్షుడు రమణారెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, తాడ్వాయి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గడ్డం నాగభూషణం, ఉపాధ్యక్షుడు దిద్ది మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి పీరీల భారతి, ఏటూరునాగారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గద్దల నవీన్,కన్నాయి గూడెం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు పీరీల స్వప్న,ఉపాధ్యక్షుడు తిప్పనపల్లి లక్ష్మయ్య, తదితర మండలాల అధ్యక్షులు,ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది... 11 సీట్లకు పడిపోయింది.!!

-మొదటిపేజీ తరువాయి
ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## వైద్యుడే భగవంతుడు...
## డాక్టర్ సిరి రూపంలో ప్రత్యక్షం.



గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త.

వైద్యో నారాయణో హరి అన్నారు పెద్దలు ఆ పదానికి నిర్వచనం గా నిలుస్తోంది ఆయుర్వేద వైద్యురాలు సిరి. అనారోగ్యంతో మంచాన పడి వైద్యం చేయించుకున్నామంటే ఆర్థిక స్తోమత లేక కాలం వెల్లపోస్తున్న ఓ అభాగ్యురాలని అక్కున చేర్చుకొని ఒకవైపు ఆమెకు వైద్యసాయం తో పాటు మందులు సమకూర్చుతూ వారి కుటుంబ జీవనాన్ని సైతం భుజాన వేసుకున్న ఓ మహోన్నత వ్యక్తిగా నిలిచింది కదిరికి చెందిన ఆయుర్వేద వైద్యురాలు సిరి.వివరాల్లోకెళితే గోరంట్ల పట్టణంలోని కెంపుల ఫంక్షన్ హాల్ సమీపంలో ఓ అద్దె గదిలో నివాసమంటూ కుటుంబంలో పెద్దదిక్కు లేక ఉన్న కొడుకు సంపాదనతోనే ఒక వైపు కుటుంబ జీవనం మరోవైపు మంచానపడ్డ తల్లికి వైద్యం చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న ఆ కుటుంబం కదిరిలోని ఆయుర్వేద వైద్యురాలు సిరి దృష్టికి తీసుకువెళ్లడమే వారికి అదృష్టంగా మారింది.గోరంట్ల కు చెందిన రేవతి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా వాళ్ల కుమారుడు మహేష్ బాబు కదిరి డాక్టర్ సిరి ని సంప్రదించి వాళ్ల బాధను వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన డాక్టర్ సిరి గోరంట్లకు వారి కుటుంబం దగ్గరకు వెళ్లి వారి బాగోగులు తెలుసుకొని వారికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. అలాగే ఆమెకు సరిపడా మెడిసిన్ అందజేయడం జరిగింది. అంతేకాకుండా నీకు నేను జీవితాంతం అండగా ఉంటానని అభయం ఇచ్చింది. అమడుగూరు మండలంలోని గాజులపల్లి వద్దగల శ్రీ మాతృశ్రీ అనాధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి తో పాటు డాక్టర్ సిరి బృందం గోరంట్లలోని రేవతి కుటుంబానికి చేరుకొని అండగా నిలిచారు. వైద్య వృత్తిలో ఉంటూ తన సంపాదనలో కొంత డబ్బు ను అనాధలకు, అనారోగ్యంతో బాధపడే అభాగ్యులకు ఖర్చు చేస్తూ సమాజంపై తనకున్న బాధ్యతను పేదలపై తనకున్న ప్రేమను చాటి చెప్పే విధంగా ఉంది అంటూ పలువురు ఆమెపై ప్రశంసలు కురిపిస్తూ ఇలాంటి ఉదార స్వభావం వ్యక్తులు సమాజంలో ఆదర్శవంతులని అభినందిస్తున్నారు.

## సత్యన్న దృష్టికి... బలిజల బాధలు..!!

-మొదటిపేజీ తరువాయి
శ్రీకృష్ణదేవరాయల జయంతి
శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.
..పోతుకుంట రోడ్డులో కాపు భవన్ స్థలం
గత ప్రభుత్వ హయాంలో పోతుకుంట రోడ్డులో కాపు భవన్ కోసం ప్రభుత్వం కేటాయించిన 69 సెంట్ల స్థలంలో కొంత భాగం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని పరిరక్షించి కాపు భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.
.... స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం
బలిజల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
... ప్రతి జిల్లాలో కాపు భవన్
ప్రతి జిల్లాలో కాపు భవన్ ఏర్పాటుకు 2 ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు ?2 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి సత్యకుమార్.ఈ సందర్భంగా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ, బలిజలు ప్రస్తావించిన సమస్యల్లో న్యాయమైన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు.బలిజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే సంఘం నాయకులను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి వద్దకు తీసుకెళ్లి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ని కాపునాడు నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాపునాడు బలిజ సంఘం నాయకులు శ్రీరాములు, గందోడి రాజా, ఎర్రగుడి కొండమీద రాయుడు, అచ్యుత లక్ష్మయ్య, చింతల భాస్కర్, తోట కొండమీద రాయుడు, పసుపులేటి వెంకటేష్, గుండ్లపల్లి ధనుంజయ, పాలగిరి గోపి, పాలగిరి వరలక్ష్మి, సుబ్రహ్మణ్యం, పద్మరాజ, శేషయ్య, చిన్నరాయుడు, ఇంద్రా రాయల్, పద్మా మణికంఠ, లోని కోట మల్లికార్జున, పాలగిరి దేవి ప్రియ, గొట్లూరు వెంకటాచలం, శ్రీరాములు, ముక్తం మణి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్

### ఫీస్ రియంబర్స్మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయాలి
### తహశీల్దార్ కు వినతి పత్రం
### బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్

**రాయపర్తి :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి అని రాయపర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కు ఈ మేరకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ (బీజేపీ ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేయునది 15 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా 40లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర